సాక్షి సంగారెడ్డి

ఆదివారం । 18 । జూన్ । 2023



నాన్నే మా హీరో

నాన్న ప్రోత్సాహంతోనే ఉన్నత స్థాయికి చేరామని జిల్లా స్థాయి అధికారులు అన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా 'సాక్షి'తో వారి మనోభావాలను పంచుకున్నారు. 8లో..



'బీఎల్‌ఓ విధుల నుంచి తప్పించాలి'

బీఎల్‌ఓ విధుల నుంచి తమను తప్పించాలని కోరుతూ శనివారం పంచాయతీ కార్యదర్శులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. 9లో..

దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష

సంగారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్సవాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడారు. మంచినీళ్ల పండగ, హరిత దినోత్సవం, ఆధ్యాత్మిక దినోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు.

న్యూస్‌రీల్

అదనపు న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలి



జడ్జి సుమలతకు స్వాగతం పలుకుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి

సంగారెడ్డి టౌన్: జిల్లా కోర్టులో అదనపు న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలని సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి సమక్షంలో శనివారం జిల్లా ఇన్‌చార్జి జడ్జి సుమలతకు వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ జిల్లా కోర్టులో అదనపు న్యాయస్థానాల ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు మహేష్, కృష్ణ, రామ్ రెడ్డి, మాణిక్ రెడ్డి, సురేందర్, నాగరాజు పాల్గొన్నారు.

25 తేదీ లోపు రిపోర్ట్ చేయాలి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరం డిగ్రీ ప్రథమ సంవత్సరానికి మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 25వ తేదీ లోపు సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. తొలి విడతలో సీటు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్ట్ చేయని పక్షంలో ఆ సీటు కోల్పోతారన్నారు. అదేవిధంగా మొదటి సంవత్సరం అడ్మిషన్‌కు రెండో విడత దోస్త్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 26వ తేదీ రిజిస్ట్రేషన్‌కు తుది గడువని, 27వ తేదీన వెబ్ ఆప్షన్ గడువు ఉందన్నారు. మరిన్ని వివరాలకు 9494507067 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్




దేవాలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామం జీటీఎస్ కాలనీలో చేపట్టిన షిర్డీ సాయిబాబా దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని త్వరగా పూర్తిచేసి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. దేవాలయాన్ని సొంత డబ్బుతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పండగలు, ఉత్సవాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో ఆధ్యాత్మిక భావన పెంచేలా కృషి చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని దేవాలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎంఆర్ యువసేన తరపున ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

22న జాబ్ మేళా

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి పట్టణంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన శనివారం తెలిపారు. ఈ జాబ్ మేళాలో 20 నుంచి 30 కంపెనీలు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బీఫార్మ, ఎంఫార్మా, బీటెక్ చేసి ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలని, ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు మంచినీళ్ల పండగ



సంగారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండగ నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం తెలిపారు. మంచినీళ్ల పండగను పురస్కరించుకొని ఆదివారం మునిపల్లి మండలం భూసారెడ్డిపల్లిలోగల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ప్రజలు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు సందర్శిస్తారన్నారు. అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. మంచినీళ్ల సరఫరా ప్రగతి, నీళ్లను శుభ్రం పరుస్తున్న తీరు, ఇంటింటికి సరఫరా అవుతున్న విధానాన్ని వివరిస్తారన్నారు.

దరఖాస్తుల వెల్లువ

లక్ష రుణానికి జనం బారులు

- కుల, ఆదాయ ధ్రువపత్రాలకు పరుగు
- మీసేవ కేంద్రాల నిర్వాహకుల దోపిడీ
- గడువు పెంచాలని విజ్ఞప్తి



సర్టిఫికెట్‌ల కోసం వచ్చిన దరఖాస్తుదారులు

సంగారెడ్డి టౌన్: కుల, చేతివృత్తుదారులకు ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఈ ఆర్థిక సాయానికి బీసీల్లోని నాయీ బ్రాహ్మణ, దర్జీ, రజక, ఉప్పర, గౌడ, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, వాల్మీకి, మేదరి, ఆరే కటిక, ఎంబీసీలు అర్హులు. వీరు ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆహార భద్రతా, పాన్, ఆధార్ కార్డుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు ఈనెల 20వ తేదీ వరకు గడువు విధించారు.

- జిల్లా వ్యాప్తంగా 166 మీ సేవా కేందాలున్నాయి. ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను జత చేయాల్సి ఉండగా వాటి కోసం మీ సేవా కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.
- కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారు. మూడు రోజులుగా సర్వర్లు మొరాయించడంతో ఇబ్బంది పడుతున్నారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు జారీ చేయకపోవడంతో పెండింగ్‌లో పడుతున్నాయి.

ఓవైపు దరఖాస్తుదారులు, మరోవైపు విద్యార్థులు..

- రూ.లక్ష రుణానికి దరఖాస్తు చేసుకునే వారితో పాటు విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో ప్రవేశాలు, ఇతర పరీక్షల నిమిత్తం విద్యార్థులకు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు అవసరం. అందుకోసం వారు తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్తుండటంతో రద్దీగా మారాయి.
- సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల వద్ద దరఖాస్తు దారులు గుమిగూడుతున్నారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే జారీ చేయకపోవడంతో రోజువారీ కూలీలు పనులు మానుకొని గంటల తరబడి వేచి ఉంటున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్నవారికి వెంటనే జారీ చేస్తున్నారని సామాన్య ప్రజలు వాపోతున్నారు.

అదనపు వసూలుపై ఆగ్రహం

- మీ సేవ కేంద్రాలకు దరఖాస్తుదారులు భారీగా రావడంతో కేంద్రాల నిర్వాహకులు అందినకాడికి దోచుకున్నటున్నారని దరఖాస్తు దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- రూ.లక్ష ఆర్థిక సహాయం కోసం కుల, ఆదాయ సర్టిఫికెట్లు కావాలని దరఖాస్తు పెట్టుకుంటే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.
- రూ.45 తీసుకోవాల్సింది ఉండగా రూ.100 నుంచి రూ.250 వరకు వసూలు చేస్తున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా దోచుకుంటున్నారు. వాటితో పాటు మండల కార్యాలయంలో పనులు చేయిస్తామని అదనంగా వసూలు చేస్తున్నారన్నారు.

సర్టిఫికెట్ల కోసం ప్రజల అవస్థలు

జహీరాబాద్ టౌన్: కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మీసేవ, తహసీల్దార్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వారం క్రితం దరఖాస్తులు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందక ఆందోళన చెందుతున్నారు. కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు తరలివస్తున్నారు. కుల, ఆదాయ సర్టిఫికెట్ల దరఖాస్తుకు మీసేవ కేంద్రాలకు పరుగెడుతున్నారు. సర్వర్ మొరాయించడంతో సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరుగుతోంది. సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సర్వర్ సమస్యతో జాప్యం జరుగుతోందని వెంటనే జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

రోజూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా..

ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష సహాయానికి దరఖాస్తు చేసుకునేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నా. రోజూ పనులు వదులుకొని కార్యాలయానికి పత్రాల కోసం వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. ఎవరిని అడిగినా తమకు తెలియదని సమాధానం ఇస్తున్నారు.

– రాములు, సదాశివపేట

గంటల కొద్దీ నిరీక్షణ

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.లక్ష ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20 తేదీ తుది గడువు. పత్రాలు సకాలంలో సమర్పించాలంటే వెంటనే అధికారులు జారీ చేయాలి. సర్వర్ డౌన్‌తో గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది. ప్రభుత్వం దరఖాస్తు గడువు పెంచాలి.

– కృష్ణ, కులాబ్ గుర్

వసూలు చేస్తే కఠిన చర్యలు



కుల, చేతివృత్తుదారులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం పథకం ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు 8,286 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా 166 మీ సేవ కేంద్రాలు ఉన్నాయి. కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయి. సర్వర్ పనిచేయకపోవడంతో కాస్త ఇబ్బందిగా మారింది. దరఖాస్తుదారులు రోజూ తిరగాల్సిన అవసరం లేదు. దరఖాస్తులు మండల కార్యాలయంలో అందజేయాలి. మీసేవ కేంద్రాల్లో, మండల కార్యాలయంలో వసూళ్ల పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లా యంత్రాంగం ప్రత్యేక నిఘా పెటింది.

– జగదీష్, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి



జ్ఞాపికను అందజేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ వి.శ్రీధర్

గిరిజన సంక్షేమానికి సర్కార్ కృషి

ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ వి.శ్రీధర్

కంది(సంగారెడ్డి): గిరిజనుల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ వి.శ్రీధర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కంది మండల పరిధి వడ్డెనగూడ తండాలో గిరిజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బాలబాలికలు చదువుకునేందుకు వందలాది గురుకుల పాఠశాలలను నెలకొల్పడం జరిగిందన్నారు. అలాగే 500 జనాభా కలిగిన తండాలను ప్రభుత్వం గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి స్వయం పాలనకు అవకాశం కల్పించిందన్నారు. తర్వాత రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడారు. 2014 ముందు తండాల్లో కనీస సౌకర్యాలు లేక గిరిజనులు చాలా ఇబ్బంది పడేవారని, తెలంగాణ రాకతో వారిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ గిరిజనులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయలక్ష్మి, సర్పంచ్ మానిబాయితోపాటు ఇంటర్, టెన్త్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీ రమణకుమార్, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ బుచ్చిరెడ్డి, ఎంపీపీ సరళ, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డీసీసీ వైస్ చైర్మన్ మాణిక్యం, కొండాపూర్ ఎంపీపీ పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్



మాట్లాడుతున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలనపై ×మహాజన సంపర్క్ అభియాన్× కార్యక్రమంలో భాగంగా నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో మాట్లాడారు. 18వ తేదీన పటాన్‌చెరు పట్టణం మహంకాళి దేవాలయం సమీపంలో నిర్వహించే బహిరంగ సభకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల రానున్నారన్నారు. ×మహాజన సంపర్క్ అభియాన్× ద్వారా నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలన విజయాలను ఇంటింటికీ చేరవేసేందుకు దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని జూన్ చివరి వరకు అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ పటాన్‌చెరు పట్టణ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కో–కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజుగోపాల్ యాదవ్, బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్

మాట్లాడుతున్న ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్

కొండాపూర్(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ అన్నారు. మహాజన సంపర్క్ యోజనలో భాగంగా శనివారం సంగారెడ్డిలో బీజేపీ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు చేరువ కావాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర నిధులతో గ్రామాలను అభివృద్ధి చేశామని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు శూన్యమన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన విఫలమైందన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి రాజేశ్వర్ రావు దేశ్ పాండే, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకుంటున్న హైకోర్టు న్యాయమూర్తులు



చర్చి గురించి వివరిస్తున్న మతగురువు రిచర్డ్

పాపన్నపేట(మెదక్): ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ శనివారం దర్శించుకున్నారు. జడ్జికి ఈవో సార శ్రీనివాస్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన జడ్జికి అర్చకులు తీర్థప్రసాదాలు అందించి జ్ఞాపికను అందించారు. ఆయన వెంట న్యామూర్తులు నవీన్‌రావ్, సంతోష్‌రెడ్డి, రాష్ట్ర అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని, న్యాయమూర్తులు, న్యాయవాదులు ఉన్నారు.

మెదక్ చర్చి సందర్శన..

మెదక్‌జోన్: ప్రఖ్యాత మెదక్ సీఎస్ఐ చర్చిని రాష్ట్ర హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఉజ్జల్‌భుయాన్ శనివారం సందర్శించారు. కలెక్టర్ రాజర్షిషాలతో కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతగురువు రిచర్డ్ చర్చి విశిష్టతను వారికి వివరించారు. కార్యక్రమంలో హైకోర్టు జడ్జిలు పి.నవీన్‌రావు, సంతోష్‌రెడ్డి, మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీశారద పాల్గొన్నారు.

నూతన పార్లమెంట్‌కు అంబేడ్కర్ పేరు పెట్టాలి

జహీరాబాద్ టౌన్: నూతన పార్లమెంట్‌కు అంబేడ్కర్ పేరును పెట్టాలని, ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో పొందుపరచాలని నామకరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరరాజ్ డిమాండ్ చేశారు. శనివారం జహీరాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈమేరకు గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహిస్తామని, నామకరణ కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. అనంతరం పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ నామకరణ కమిటీ జహీరాబాద్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనకు జాబ్‌మేళాలు

టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: జాబ్‌మేళాతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. నారాయణఖేడ్‌లో పట్లోళ్ళ కిష్టారెడ్డి స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనలో విఫలమవ్వడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు మొదటిసారి ఇక్కడ జాబ్‌మేళాతో చిరుప్రయత్నం చేశానని అన్నారు. ఉద్యోగం రాని నిరుద్యోగులు నిరాశపడొద్దని, భవిష్యత్‌లో ఇంకా ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాబ్ మేళాకు 110 కంపెనీల ప్రతినిధులు, మూడు వేల మంది నిరుద్యోగులు హాజరయ్యారు. 1,200కి ఉద్యోగ అవకాశాలను కల్పించగా వారికి డాక్టర్ సంజీవరెడ్డి తన చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి, మాజీ ఎంపీపీ అల్కారి సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: నియామకపత్రం అందిస్తున్న డాక్టర్ సంజీవరెడ్డి

తండాలు ప్రగతి వికాస కేంద్రాలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపి తండాలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దిన మహా నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 16వ రోజు శనివారం అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ తండాలో నిర్వహించిన తెలంగాణ గిరిజన దినోత్సవం వైభవంగా జరిగింది. గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేసి అందర్నీ ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజనులు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది పరిపాలనలోనూ వారికి సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమాల్లో అమీన్‌పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ మాధవి రవి పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలోనే తండాల అభివృద్ధి : చింతా ప్రభాకర్



తమ్మళిబాయి తండాలో..

కొండాపూర్(సంగారెడ్డి): సమైక్య పాలనలో గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన సంక్షేమ పండగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం మండల పరిధి తమ్మళిబాయి తండాలో రూ20 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తండాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం, ఎంపీపీ మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనులకు శాశ్వత రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్‌దే



పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు శాశ్వత రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మొగుడంపల్లి మండలంలోని మీర్జంపల్లి తండాలో నిర్వహించిన గిరిజన దినోత్సవంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ తండాల పరిస్థితులు, బాధలను అర్థం చేసుకుని వారి సంక్షేమం కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అంతకు ముందు రూ.20 లక్షల ఎస్టీ నిధులతో చేపట్టిన నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ జయదేవ్, ఎంపీడీఓ మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, సొసైటీ చైర్మన్ మచ్చేందర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

గడ్డివాములు, ఎద్దులబండి దగ్ధం



కాలిపోతున్న గడ్డివాములు

నారాయణఖేడ్: కొండాపూర్ పంచాయతీ పరిధిలోని శివార్‌సంద్ తండాలో శనివారం తెల్లవారుజాము జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాములు, ఎద్దులబండి దగ్ధమయ్యాయి. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం వడిత్యా కిషన్ నాయక్ 280 గడ్డివాములను కొని ఇంటి సమీపంలోని ఖాళీస్థలంలో నిల్వ ఉంచాడు. తెల్లవారుజాము మంటలు ఎగిసిపడుతుండటాన్ని తండావాసులు గమనించి ఫైర్ ఫైర్‌సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారొచ్చే సరికి గడ్డివాములు, ఎద్దులబండి దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా రూ.లక్ష నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని లంబాడాబాహక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రకాష్‌రాథోడ్ విజ్ఞప్తి చేశారు.

చేపలు పట్టేందుకు వెళ్లి మృతి

మెదక్ రూరల్: చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందిన సంఘటన హవేళిఘణాపూర్ మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏసు(27) గ్రామశివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య రాధిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పొలంలో మహిళ మృతదేహం

జహీరాబాద్ టౌన్: గుర్తుతెలియని మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని బూచినెల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో చోటుచేసుకుంది. చిరాగ్‌పల్లి ఎస్‌ఐ కాశీనాథ్ కథనం ప్రకారం శనివారం వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ దున్నుతున్న సమయంలో డ్రైవర్, మహిళ (50) మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చాడు. కేసు దర్యాప్తులో ఉంది.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ One year 10th,inter,NIOS,TOSS, APOSS, Degree&PG, Year Wise Nagarjuna, SV University guidelines for B.Tech, Detained,Failed Students Cont: NICC KPHB Hyd. Ph: 9515390685, 8179882462 [H-788704]

REAL ESTATE

LAND FOR SALE

■ For Sale 163 Acres Single-bit Prime Land, Clear Title, Road-Facing, Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and Agriculture, High Iron Soil. Nawabpet (V), Chityala (M), Bhupalpally(D), Contact: 7675868777, 7207314277, info@amodagroup.com [HA-26811]

SERVICES

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]

WANTED

■ చెన్నై అసురన్ సోప్స్, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యాభర్తలు, డ్రైవర్స్, సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376 [H-788703]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్స్ కమీషన్ 6K ఫోన్ : 9640258899 [H-793440]

■ గచ్చిబౌలి (తెల్లాపూర్)లో గల మా కంపెనీకి అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గంటలకు, జీతం: 18000/- ఉచిత భోజనం వసతి కలదు: 9701238229 [H-781504]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాన్నే మా హీరో

- బిడ్డలను గ్రాడ్యుయేట్స్ చేసిన టైలర్ అబ్దుల్లా
- ఏకైక కుమారుడిని సైన్యంలోకి పంపిన అడ్వొకేట్ వెంకట్‌రెడ్డి
- సిద్దిపేట అదనపు కలెక్టర్‌గా ఏకేఖాన్ కుమారుడు ముజామ్మిల్ ఖాన్
- ఐపీఎస్ స్ఫూర్తితో ఐఏఎస్‌లోకి..

ఆయన ఓ సాధారణ టైలర్. టైలరింగ్ చేస్తూ తన ముగ్గురు కుమార్తెలను, కుమారుడిని గ్రాడ్యుయేట్స్‌ను చేశాడు. అందులో ఇద్దరు కుమార్తెలు జీవితంలో సెటిల్ కాగా, మరో కూతురు, కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో ఉన్నారు. తాను ఇంటర్ చదివినా, తన సంతానాన్ని పట్టభద్రులను చేశాడు. ఆయనే అందోల్‌కు చెందిన షేక్ అబ్దుల్లా. అలాగే తన ఏకైక కుమారుడు సిద్ధార్థ్ రెడ్డిని ఆర్మీకి పంపారు. చిన్నతనం నుంచే కొడుకు అభిష్టాన్ని ప్రోత్సహించారు. అప్పుడు లెఫ్టినెంట్ హోదాలో సైన్యంలో చేరిన సిద్ధార్థ్ రెడ్డి ప్రస్తుతం మేజర్‌గా ఉన్నారు. ఆయనే సిద్ధార్థ్ తండ్రి వెంకట్‌రెడ్డి. నాన్న ప్రోద్బలంతోనే ఈ స్థాయికి చేరామని సిద్దిపేట అదనపు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, మేజర్ సిద్ధార్థ్ రెడ్డి చెబుతున్నారు. ఫాదర్స్ డే సందర్భంగా సాక్షి ప్రత్యేక కథనాలు..

అహర్నిశలు శ్రమించిన అబ్దుల్లా

జోగిపేట(అందోల్): దర్జీ (టైలరింగ్) పనిచేస్తూనే సమాజంలో తలెత్తుకొని తిరిగేలా తన బిడ్డలను ఉన్నత చదువులు కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి షేక్ అబ్దుల్లా. ఫాదర్స్ డే సందర్భంగా షేక్ అబ్దుల్లాపై ప్రత్యేక కథనం. అందోల్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్లా జోగిపేట పట్టణంలోని ఆర్‌ఎస్ టేలర్ దర్జీ. రోజూ స్వగ్రామం నుంచి 2 కిమీ కాలినడకనే టైలర్ షాప్‌కు చేరుకుంటారు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు అసియా సుల్తానా, అస్మి, ఆస్మా, షేక్ అహ్మద్ అనే కుమారుడు ఉన్నారు. నలుగురిని పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు చదివించారు. ఇందులో అస్మి ఝరాసంఘం పాఠశాలలో, ఆస్మా రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నది. అసియా సుల్తానా, షేక్ అహ్మద్‌లూ టీచర్ పరీక్షలకు రాశారు. షేక్ అహ్మద్ ప్రస్తుతం గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నారు. టైలరింగ్‌పైనే కుటుంబం



జోగిపేటలో టైలరింగ్ పని చేస్తున్న షేక్ అబ్దుల్లా

ఆధారపడి ఉన్నా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నాడు. తన పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్న ఆలోచన ఎందుకు వచ్చిందని 'సాక్షి' ప్రశ్నించగా ।నేనే కేవలం ఇంటర్ వరకే చదువుకున్నా. నా పిల్లలను ఉన్నత చదువులు చదివించి సొసైటీలో శభాష్ అని పించుకోవాలన్నదే నా ఆశ. పిల్లలంతా ఉన్నత చదువులు చదివినందుకు గ్రామంలోనూ నాపై గ్రామస్తులకు ప్రత్యేక అభిమానం ఉంది అని' తెలిపారు.

చిన్ననాటి నుంచి ప్రోత్సాహం

జహీరాబాద్: ఒక్కగానొక్క కుమారుడు సిద్ధార్థ్ రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి ప్రోత్సాహంతో ఆర్మీలో మేజర్ స్థాయికి ఎదిగారు. అడ్వొకేట్ వెంకట్‌రెడ్డి కోహీర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామస్తుడు. కాగా ఆయన జహీరాబాద్‌లో స్థిరపడ్డారు. కుమారుడు సిద్ధార్థ్ రెడ్డిని చిన్నప్పటి నుంచి అన్ని రంగాల్లోనూ ప్రోత్సహించారు. ప్రాథమిక విద్య జహీరాబాద్‌లో పూర్తి చేసుకున్నాడు. ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. దేశానికి సేవలందించాలనే ఉద్దేశంతో ఆర్మీలోకి చేరేందుకు ప్రోత్సహించాడు. 2011లో సర్వీసు సెలెక్షన్ బోర్డు (ఎస్‌ఎస్‌బీ) సెలక్షన్ తర్వాత లెఫ్టినెంట్ అయ్యాడు. 2012లో డెహ్రాడూన్‌లో ఆర్మీ శిక్షణకు వెళ్లాడు. 2013లో కమిషన్ ఆఫీసర్‌గా, 2014లో కెప్టెన్‌గా నియమితులయ్యాడు. 2018లో మేజర్‌గా పదోన్నతి. మరో మూడేళ్ల అనంతరం లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి పొందనున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్‌రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రుల ప్రోత్సాహం



మేజర్ సిద్ధార్థ్‌రెడ్డితో తల్లిదండ్రులు వసంత, వెంకట్‌రెడ్డి

తోనే తాను ఈ స్థాయికి ఎదిగానన్నారు. దేశానికి సేవలందించడం సంతోషంగా ఉందన్నారు. భోపాల్, జమ్మూకశ్మీర్, అమృత్‌సర్ రాష్ట్రాల్లోని దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం మేఘాలయలోని షిల్లాంగ్‌లో చైనా బోర్డర్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు వసంత-వెంకట్‌రెడ్డి ప్రోత్సహించడంతోనే ఈ ఘనత సాధించినట్లు పేర్కొన్నారు.

ఆయనలాగే ఉండాలని..

మా నాన్న స్ఫూర్తితోనే, నేను ఈ స్థాయికి చేరాను. మా నాన్నకు ఉద్యోగ విధుల నిమిత్తం 24/7 ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఫ్యామిలీ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. పని ఒత్తిడిలో, కష్టకాలంలో ఉన్న సైతం అంత ఎఫెక్ట్ చూపించేవారు కాదు. రోజూ సాయంత్రం నాతో, అన్నయ్య, చెల్లితో చదువుల గురించి, మార్నింగ్ నుంచి ఈవినింగ్ వరకు ఏం చేశారని విషయాలు తెలుసుకునే వారు. ఆయన లాగే ఉండాలని ఉంది... ఆయన చేసిన దానిలో కొంతైన చేయాలని కోరిక ఉంది. నాకు ఏజ్ పెరుగుతున్న కొద్ది వెనక్కి చూస్తే ఇప్పుడు తెలుస్తోంది నాన్న మా కోసం ఎలా కష్ట పడ్డారు అని. నా సక్సెస్ వెనుక అమ్మానాన్న ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది.

ముజామ్మిల్ ఖాన్, సిద్దిపేట అదనపు కలెక్టర్ (రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ప్రభుత్వ సలహాదారుడు ఏకే ఖాన్ కుమారుడు)



యువకుడి అనుమానాస్పద మృతి

జిన్నారం (పటాన్‌చెరు): శరీరంపై గాయాలతో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన ఖాజీపల్లిలో శనివారం జరిగింది. సీఐ సురేందర్‌రెడ్డి, మృతుడి సోదరుడు ముత్తంగిల బాలు తెలిపిన వివరాల ప్రకారం.. జిన్నారం మండలం ఖాజీపల్లిలో ముత్తంగిల గోపి(25), తన భార్య వసుంధర, కూతురు దీక్షతో కలిసి ఉండేవాడు. 10 రోజుల క్రితం భార్యాభర్తలు గొడవపడగా కూతురితో సహా వసుంధర పుట్టింటికి చేరింది. దీంతో గోపి బొల్లారం వైఎస్సార్ కాలనీలో నివసిస్తున్న సోదరుడు బాలు ఇంట్లో తిని, పనికి వెళ్తుండేవాడు. రాత్రుళ్లు ఖాజీపల్లిలోని తన ప్లాట్‌కు వెళ్లేవాడు. రోజూలాగే ఈనెల 16న తిని వెళ్లాడు. శనివారం అతడు సోదరుడి ఇంటికి తిరిగిరాలేదు. బాలు పలుమార్లు ఫోన్ చేసి, గోపి ప్లాట్‌కు వెళ్లి చూడగా అతడు విగతజీవిగా కనిపించాడు. అక్కడ వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బాలు ఫిర్యాదు మేరకు సీఐ సురేందర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



లింగం (ఫైల్)

రాయపోలు(దుబ్బాక): ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై చైతన్యకుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన బొల్లం లింగం (32) గతంలో రూ.2లక్షల డౌన్‌పేమెంట్ కట్టి ట్రాక్టర్ తీసుకున్నాడు.మిగతా వాయిదాలలో చెల్లించేందుకు ఒప్పుకున్నాడు. ఈఎంఐలు సరిగా కట్టకపోవడంతో ఫైనాన్స్ వారు ట్రాక్టర్ తీసుకెళ్లారు. ఆ తర్వాత పాల వ్యాపారం చేసి రూ.లక్ష, తనకున్న 20 గుంటలలో 3 బోర్లు వేసి రూ.2లక్షల వరకు నష్టపోయాడు. మొత్తంగా రూ.5లక్షలు అప్పులయ్యాయి. అప్పుల వారి వేధింపులకు తాళలేక ఈ నెల 12న పురుగుల మందు తాగాడు. స్నేహితుడు, కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి బాధితుడిని తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

698 మంది అభ్యర్థుల రాక



సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఎస్‌ఐ, కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగాలకు తుది రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధించిన ధ్రువప్రతాల పరిశీలనలో నాల్గోరోజు 800 మంది అభ్యర్థులకు గాను 698 హాజరైనట్లు ఎస్పీ ఎం.రమణ కుమార్ తెలిపారు. అభ్యర్థులు తమ వెంట వెరిఫికేషన్ లెటర్, సంబంధిత ధ్రువపత్రాలన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని, కేటాయించిన రోజున సమయానికి పోలీస్ కల్యాణ మండపంలో హాజరు కావలసి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాలనా విభాగాధికారి కళ్యాణి, డీపీవో సిబ్బంది, ఆర్‌టీవో. ఐటీ సెల్ సిబ్బంది ఉన్నారు.

మతిస్థిమితం లేని వివాహితపై లైంగిక దాడి

- ఆరునెలల గర్భం దాల్చిన వైనం
- పోలీసుల అదుపులో నిందితుడు
- పేరూరులో వెలుగుచూసిన ఘటన

మెదక్ రూరల్: మానసిక పరిస్థితి సరిగ్గా లేని వివాహితపై లైంగికదాడికి పాల్పడి గర్భవతిని చేశాడు ఓ ప్రబుద్ధుడు. ఈ ఉదంతం పేరూరులో శనివారం ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ యువతి (26)కి మానసిక పరిస్థితి సరిగ్గా లేదు. కొంతకాలం క్రితం ఓ వ్యక్తితో వివాహం జరిపించగా భర్తతో విడిపోయి తల్లిదండ్రుల వద్దే ఉంటుంది. అదే గ్రామా నికి చెందిన ఏసు అనే వ్యక్తి వివాహితకు మాయ మాటలు చెప్పి కొంతకాలంగా లైంగికదాడికి పాల్పతున్నాడు. ఈ క్రమంలో ఆమె ఆరు నెలల గర్భం దాల్చింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

గేదెల కోసం వెళ్లి గల్లంతు

టేక్మాల్ (మెదక్): గేదెల కోసం వెళ్లిన నదిలో వ్యక్తి గల్లంతైనా సంఘటన టేక్మాల్ మండలంలోని ఎలకుర్తిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కందిపల్లి నారాయణ(56) వ్యవసాయంపై జీవిస్తున్నాడు. రెండు రోజులు అతడి గేదెలు కనిపించకుండా పోగా శనివారం ఉదయం మంజీరనదిలో సేదదీరుతున్న విషయాన్ని గమనించాడు.



నారాయణ (ఫైల్‌ఫోటో)

వాటిని బయటికి తోలెందుకు నదిలోకి దిగి ప్రవాహానికి ప్రమాదవశాత్తు మునిగాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు సింగూరు నుంచి గజ ఈతగాళ్లను పిలిపించి నదిలో వెతికించినా అతడి ఆచూకీ లభించలేదు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న కంటైనర్

ఒడిశా యువతికి తీవ్రగాయాలు

తూప్రాన్: ఆర్టీసీ బస్సును కంటైనర్ లారీ ఢీకొన్న సంఘటనలో ప్రయాణికురాలికి తీవ్రగాయాలైన సంఘటన పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై కరీంగూడ చౌరస్తా వద్ద శనివారం చోటు చేసుకుంది. ఒడిశా రాష్ట్రానికి చెందిన సబితా మల్లిక(23) అనే యువతి కామారెడ్డిలోని ఓ హోటల్‌లో పని చేస్తోంది. హైదరాబాద్ నుంచి కామారెడ్డికి ఆర్మూర్ ఆర్టీసీ డిపో బస్సులో బయలుదేరింది. కరీంగూడ చౌరస్తా వద్దకు బస్సు చేరుకోగానే అతివేగంగా వచ్చిన కంటైనర్ లారీ ఢీకొంది. ఈ



చికిత్స పొందుతున్న సబితా మల్లిక

ప్రమాదంలో సబితా కు తీవ్రగాయాలయ్యాయి. ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

జోగిపేట(అందోల్): క్రీడల్లో క్రీడాస్ఫూర్తి ముఖ్యమని జోగిపేట మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య అన్నారు. జోగిపేటలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జోగిపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. యువకుల్లో క్రీడానైపుణ్యతను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీల్లో జోగిపేటకు చెందిన కేకే -ఏ టీం విన్నర్‌గా గెలుపొందగా వారికి రూ.10వేల నగదు, కేకే - బీ టీం రన్నర్‌గా గుర్తించి రూ.5వేల నగదును నిర్వాహకులు అందజేశారు. క్రీడాకారులకు కప్‌లను చైర్మన్ మల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగరాజు, చందు, బీఆర్‌ఎస్ నాయకులు సీహెచ్.వెంకటేశం, ఖాజాపాషా, బాబాలు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లయ్య

ఇసుక లోడ్‌కెళ్లొచ్చే లోపు..

భార్య సహా రూ.2 లక్షల నగదు అదృశ్యం



రష్మి (ఫైల్‌ఫొటో)

పటాన్‌చెరు టౌన్: భార్య కనిపించడం లేదని భర్త ఫిర్యాదు చేసిన సంఘటన శనివారం భానూర్-బీడీఎల్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ మహేశ్వర్ రెడ్డి కథనం ప్రకారం మెదక్‌కు చెందిన రాజేశ్వర్ పటాన్‌చెరు మండలం పాశమైలారం ఉంటూ వ్యాపారం చేసుకుంటున్నాడు. గత నెల 23న ఒడిశా రాష్ట్రానికి చెందిన రష్మితో వివాహమైంది. శనివారం రాజేశ్వర్ ఇసుక లోడ్ ఖాళీ చేయించడానికి వెళ్లి తిరిగి ఉదయం 9.30 గంటలకు తన ఇంటికి రాగా, భార్య రష్మి అదృశ్యమైంది. ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతోపాటు ఇంట్లోని రూ.2 లక్షల నగదు కనిపించడం లేదని రాజేశ్వర్ పేర్కొన్నాడు. ఆమె ఆచూకీ కోసం తెలిసిన, బంధువులను విచారించినా ఫలితం లేకపోయింది. దీంతో రాజేశ్వర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళ్లల్లో కారంచల్లి చైన్‌స్నాచింగ్

సంగారెడ్డి టౌన్: కళ్లల్లో కారంకొట్టి మహిళా మెడలోంచి బంగారు పుస్తెలతాడు చోరీ చేసి ఘటన సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం పోతిరెడ్డిపల్లిలోని శిల్పా వెంచర్లో కిరాణా షాపు నిర్వహిస్తున్న సరిత(35) వద్దకు గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కూల్ డ్రింక్ కావాలని అడిగాడు. సరిత తన పాపకు డ్రెస్ వేసి ఇస్తానని చెప్పి ఇంట్లోకి వెళ్లింది. ఇదే అదనుగా భావించిన వ్యక్తి, ఆమెను అనుసరించి ఇంట్లోకి వెళ్లి కళ్లల్లో కారంపొడి చల్లి మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును తెంపుకెళ్లాడు. అతడిని చూస్తే గుర్తుపడతానని సరిత చెబుతున్నది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పొలం తడిపేందుకెళ్లి.. విద్యుదాఘాతంతో రైతు మృతి



బాలమల్లయ్య (ఫైల్)

కోహెడ రూరల్(హుస్నాబాద్): విద్యుత్‌షాక్‌తో రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని ఆరేపల్లిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు పకీడే బాలమల్లయ్య(58) శనివారం ఉదయం నారుమడికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు స్టార్టర్ వద్ద విద్యుత్‌షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య కనుకవ్వ ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుల అరెస్టు



నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

జహీరాబాద్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఇద్దరిపై ఇనుపరాడ్డుతో దాడిచేసిన కేసులోని నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అల్లీపూర్ దర్గా సమీపంలో గల డెంటింగ్ షాపు యజమాని అజిమొద్దీన్ తన అక్క కుమారుడైన అహ్మద్‌ను, తాహెర్‌ను షాపులోకి పిలిపించి కొట్టించిన కేసులో నిందితులైన అజిమొద్దీన్, ఇమ్రాన్, అజీంలను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

కారు ఢీకొని కార్మికుడి దుర్మరణం

పటాన్‌చెరు పీఎస్ పరిధిలో ఘటన

పటాన్‌చెరు టౌన్: ఓఆర్‌ఆర్‌పై లైన్ మార్కింగ్ చేస్తున్న కార్మికుడిని కారు ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన శనివారం పటాన్‌చెరు పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నెలరోజులుగా ఓఆర్‌ఆర్ రోడ్డుపై లైన్ మార్కింగ్ పనులు కొనసాగుతుండగా హజారిలాల్ అనే పేయింటర్ వద్ద రాజస్థాన్‌కు చెందిన సుభాష్ సైని(20) పనికి కుదిరాడు. శనివారం సుల్తాన్‌పూర్ ఓఆర్‌ఆర్ నుంచి ముత్తంగి మధ్య లైన్ మార్కింగ్ పనులను హజారిలాల్, సుభాష్ సైని సహా మరికొంతమంది చేస్తున్నారు. షామీర్‌పేట్ వైపు నుంచి పటాన్‌చెరు వెళుతున్న కారు, ఇంద్రేశం సమీపంలోకి వచ్చేసరికి సైన్ బోర్డు, రేడియం సేఫ్టీ కోన్‌లను దాటి సుభాష్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓఆర్‌ఆర్ బ్రిడ్జిపై నుంచి పటాన్‌చెరు-దౌల్తాబాద్ వెళ్లే రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



సుభాష్ మృతదేహం

నర్సాపూర్ వెళుతుండగా ప్రమాదం

శివ్వంపేట(నర్సాపూర్): బైక్ అదుపు తప్పి కింద పడిన సంఘటనలో ఇద్దరికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. రామాయంపేట మండలం నందిగామ గ్రామానికి చెందిన వాసు దంపతులు బైక్‌పై నర్సాపూర్‌కు వెళ్తుండగా తూప్రాన్ - నర్సాపూర్ హైవే శివ్వంపేట గ్రామ శివారు రాజన్నవాగు వద్ద బైక్ అదుపు తప్పి దంపతులు కింద పడ్డారు. ఈ ప్రమాదంలో భార్య తీవ్ర గాయాలయ్యాయి. భర్త స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు 108 అంబులెన్స్‌లో నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను తరలిస్తున్న స్థానికులు

రెండో రోజూ బస్సుల సీజ్



ఫిట్‌నెస్ పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

పటాన్‌చెరు టౌన్: విద్యాసంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ పేరిట బస్సులను రవాణా శాఖాధికారులు తనిఖీలు చేస్తున్నారు. రెండోరోజైన శనివారం పటాన్‌చెరులో విద్యాసంస్థలకు చెందిన ఫిట్‌నెస్‌లేని రెండు బస్సులను ఎంవీఐ రాజామహ్మద్, ఏఎంవీఐ లావణ్య సిబ్బంది సీజ్ చేశారు.ఈ సందర్భంగా రాజా మహ్మద్ మాట్లాడుతూ, ఫిట్‌నెస్ లేని బస్సులను రహదారిపైకి తీసుకొస్తే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తాచెదారాలకు నిప్పు

- ఐదు తాటిచెట్లు బుగ్గిపాలు
- కట్కూర్‌లో గడ్డివాము దగ్ధం

అక్కన్నపేట(హుస్నాబాద్): తాటిచెట్లు, గడ్డివాము కాలిబూడిదైన సంఘటన అంతక్కపేట, కట్కూర్ గ్రామాల్లో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అంతక్కపేట ఊరచెరువు కట్టపై ఉన్న తాటిచెట్లకు నిప్పంటుకొని ఐదారు కాలిపోయాయి.పక్కనున్న వ్యవసాయ క్షేత్రంలో చెత్తాచెదారాలకు నిప్పు అంటించగా గాలిధాటికి తాటిచెట్లకు మంటలంటుకున్నాయి. అలాగే కట్కూర్ గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన సుమారుగా 5 ఎకరాల గడ్డివాము బూడిదైంది. ఫైరింజన్ సిబ్బంది సంఘటనా స్థలాలకు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చింది.



అంతక్కపేటలో మంటలను ఆర్పుతున్న ఫైరింజన్ సిబ్బంది

'ఆటో' పరేషాన్?

థియేటర్ వద్ద పార్కింగ్ చేసి మూడు నెలలు

తూప్రాన్: 3 నెలల క్రితం ఓ ఆటోను గుర్తుతెలియని వ్యక్తులు వెంకటేశ్వర థియేటర్ సమీపంలోని రోడ్డు పక్కన వదిలేశారు. అప్పటి నుంచి అది అక్కడే ఉంది. దీని కోసం ఎవరూ రాకపోవడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



వెంకటేశ్వర థియేటర్ సమీపాన వదిలివెళ్లిన ఆటో ఇదే